ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మేనిఫెస్టో



యాడికిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రిలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం చెల్లిస్తున్న జగనన్న అమ్మ ఒడి రూ.15 వేల నుంచి రూ.17వేలు, రైతు భరోసా 13,500 నుంచి రూ.16 వేలు, వృద్ధుల పింఛన్ రూ.3,000 నుంచి రూ.3,500కు పెంచుతారన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదు:

సూపర్ సిక్స్ పథకాలంటూ చందరబాబు ఇస్తున్న బూటకపు హామీలను ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే అన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కమలపాడుకు చెందిన కమలాకర్, రామాంజ నేయులు, కంబగిరితో పాటు మరో రెండు కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

మండలంలో మంగళవారం నిర్వహించనున్న బస్సుయాత్రకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. మంగళ వారం ఉదయం 7గంటలకు మండలంలోని నిట్టూరు గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమగుతుందన్నారు. కమలపాడు, కోనుప్పలపాడు, చందన, రాయలచెరువు మీదుగా మధ్యాహ్నం నగరూరుకు చేరుకుంటుందన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు మండల కేంద్రంలో వైఎస్సార్ సర్కిల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

70 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 28వ వార్డులోని విజయనగర్ కాలనీ ,29వ వార్డులోని సంజీవనగర్‌కు చెందిన 30 కుటుంబాలు, భగత్‌సింగ్‌నగర్ నగర్‌కు చెందిన 40 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. విజయనగర్ కాలనీ, సంజీవనగర్‌కు చెందిన రాంపుల్లారెడ్డి, ఎర్రరెడ్డి, రామక్రిష్టారెడ్డి, వెంకట్రామిరెడ్డి,కృష్ణ, చిన్న కెవి, చిన్నపరెడ్డి, చిన్న రామిరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, బాలయ్య, భగత్‌సింగ్ నగర్‌కు చెందిన శ్రీనాథ్, భీముడు,లోకేష్, పెద్దన్న, మారుతి, రంగా, పుల్లయ్య, కొండన్న, హరికృష్ణ, రామాంజి తదితరులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

తాడిపత్రిరూరల్: పట్టణంలోని జయనగర్‌కాలనీ, గాంధీనగర్, పెద్దవడుగూరు మండలం మొలకతాళ్లకు చెందిన పలు కుటుంబాలు స్థానిక కార్యాలయంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పార్టీలో చేరాయి. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన వేణు, శేఖర్‌తోపాటు మరో 20మంది, జయనగర్ కాలనీకి చెందిన పలువురు పార్టీలో చేరారు. మొలకతాళ్లకు చెందిన రామాంజి ఆధ్వర్యంలో పాల ఆది, నల్లనయ్య, పెద్ద అనంత, కె. అనంత, గంగాధర్, యల్లప్ప తదితరులు పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఓటు అడుగుతున్న అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ



ప్రచారానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

హోరెత్తిన వీరా ప్రచారం

• కల్లుమడి, తరిమెలలో అడుగడునా ప్రజల నీరాజనం

శింగనమల: వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఆదివారం శింగనమల మండలంలోని గుమ్మేపల్లి, ఏకులనాగేపల్లి, కల్లుమడి, తరిమెల గ్రామాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి, నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డితో కలసి వారు ప్రచారం చేశారు. కల్లుమడిలో వైఎస్సార్‌సీపీ నాయకులు గజమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ 2019లో వైఎస్సార్‌సీపీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని, అందుకు తగ్గట్టుగానే జగనన్న నవరత్నాలు ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలందించారన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో జగనన్న పాలనలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకవచ్చారన్నారు. జగనన్న ఇచ్చిన మాట తప్పరని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యోగేశ్వరి, మైనింగ్ డైరెక్టర్ జయసుధ, సర్పంచ్‌లు పక్కీరమ్మ, ఓబిలేసు, ఎంపీటీసీ రమేష్, నల్లప్ప, నాయకులు కొండయ్య, గోకుల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరాంజనేయులు ప్రచారం

యల్లనూరు: మండలంలోని తిమ్మంపల్లి, యల్లనూరులో సోమవారం వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు ప్రచారం చేయనున్నారు. ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారు.

పుట్లూరు: మండలంలోని కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి, పుట్లూరు గ్రామాల్లో సోమవారం ఎం .వీరాంజనేయులు ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరావు తెలిపారు. పార్టీశ్రేణులు హాజరు కావాలన్నారు

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (PublicInterest Foundation &Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **KETHIREDDY PEDDA REDDY,**
Son of Late KETHIREDDY RAMI REDDY,
Door No.15/1014, Bhagathsingh Nagar,
Tadipatri Town-515411, Ananthapuramu District.

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Name of Election : **Legislative Assembly of Andhra Pradesh.**
*Name of Constituency : **151-TADIPATRI Assembly Constituency.**

I, **KETHIREDDY PEDDA REDDY** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of the Court	Case No. and Dated	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Honour able Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 853/2020 Tadipatri Town Police Station	Under Investigation	U/s.147, Punishment for Rioting, U/s. 148, Punishment for Rioting armed with deadly weapon, U/s.448, Punishment for House trespass, U/s.324, Punishment for voluntarily causing hurt by dangerous weapons or means, U/s.506, Punishment for Criminal intimidation, U/s.149, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object.
2.	Honour able Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 852/2020 Tadipatri Town Police Station	Under Investigation	U/s.147, Punishment for Rioting, U/s. 148, Punishment for Rioting armed with deadly weapon, U/s.448, Punishment for House trespass, U/s.506, Punishment for Criminal intimidation, U/s.149, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of the common object 3(1)(r), anyone who not being a member of a scheduled cast or scheduled tribe intentionally insults or intimidation with intent to humiliate a member of schedule cast or a schedule tribe in any place with in public view 3(1)(s) abuse any member of a schedule cast or schedule tribe by cast name in any place within public view
3.	Court for the trail of MLA's and MP's Vijayawada	Cr.No. 94/2020 Tadipatri Town Police Station	CC.No.1546/ 2023 Pending Trail The entire case record is transferred to designated court for the trail of MLA's and MP's Vijayawada and yet to be numbered.	U/s171-B Punishment for Bribery U/s 171-E Punishment for Bribery. Sec.343-A of A.P. Municipalities Act, 1965 Any gift, offer or promise by a candidate or his agent or by any other person with the consent of a candidate or his election agent of any gratification, to any person whomsoever, with the object directly or indirectly of inducing. U/s.211 Punishment for corrupt practices of A.P Panchayat Raj Act 1994.
4.	Honourable Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 284/2017 Tadipatri Town Police Station	STC 2/2024 on the file of Honourable Judicial First Class Magistrate, Tadipatri and issue summons to the accused.	188:Punishment for Disobedience to order duly promulgated by public servant. U/S 34: Acts done by several persons in furtherance of common intention
5.	Honour able Judicial First Class Magistrate, Tadipatri	Cr.No. 311/2016 Tadipatri Town Police Station.	STC 1/2024 on the file of Honourable Judicial First Class Magistrate, Tadipatri and issue summons to the accused.	188: Punishment for Disobedience to order duly promulgated by public servant.

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- KETHIREDDY PEDDA REDDY,
151-TADIPATRI Assembly Constituency.

క్లుప్తంగా

కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలి



కమలపాడులో ప్రచారం చేస్తున్న పేరం గోకుల్‌నాథరెడ్డి

యాడికి/తాడిపత్రి రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు పేరం గోకుల్‌నాథరెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి కోరారు. ఆదివారం యాడికి మండలంలోని కమలపాడులో వారు ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బాలా రమేష్ బాబు ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, నాయకులు భాస్కర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ చలమారెడ్డి, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురం, పీర్లమాన్యంలో పేరం గోకుల్‌నాథ్ రెడ్డి ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



గాజులపాలెంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు హీరాపురం ఫయాజ్‌బాషా కోరారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని 3వ వార్డు, నసురుద్దీన్ వీధి, పాల స్టోర్, నాగులకట్ట, గాజులపాలెంలో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపీగా శంకరనారాయణలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



ఎస్.కొత్తపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: టీడీపీ ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఎస్.కొత్తపల్లిలో ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమన్నారు. ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీగా మాలగుండ్ల శంకర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు రామాంజులరెడ్డి, జయకృష్ణ, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్

తాడిపత్రి అర్బన్: నియోజకవర్గంలో మూడో రోజు 492 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నరింగ్ అధికారి ఓ.రామభూపాల్‌రెడ్డి తెలిపారు.

బుక్కరాయసముద్రం: బీకేఎస్ మండల కేంద్రంలోని సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న ఆర్డీటీ బధిరుల పాఠశాలలో ఆదివారం నాటికి 612 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

శింగనమల: మండలంలోని నాగులగుడ్డం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దాసరి వెంకటరమణ టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సమక్షంలో చేరారు. అలాగే పెద్దజలాలపురానికి చెందిన టీడీపీ కార్యకర్తలు లక్ష్మన్న, లక్ష్మీనారాయణ, బాబు, నాగేంద్ర వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాచేపల్లికి చెందిన ఎమ్మార్పీస్ నాయకులు నలుగురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ నారాయణ, నరసప్ప, రవికుమార్ పాల్గొన్నారు.



వెంకటరమణను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

మైనార్టీల కష్టాన్ని దోచుకున్న జేసీ కుటుంబం

తాడిపత్రిరూరల్: మైనార్టీల కష్టాన్ని జేసీ కుంటుంబం దోచుకుందని మైనార్టీ సెల్ తాడిపత్రి సెక్రటరీ బాబా మండిపడ్డారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో మైనార్టీలపై జేసీ పవన్ చూపిస్తున్న అభిమానం ఆశ్చర్యాన్ని కలగజేస్తోందన్నారు. నువ్వు, నీ తండ్రి జేసీ దివాకర్‌రెడ్డి, చిన్నాన్న జేసీ ప్రభాకర్‌రెడ్డి ఎప్పుడైనా మైనార్టీ గురించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. పట్టణంలోని సీబీ రోడ్డులో ఉన్న దర్గాకు చెందిన స్థలాన్ని మునిసిపాలిటీ స్థలంగా రికార్డులు పుట్టించి అందులో నిర్మాణాలు చేపట్టి కెనరా బ్యాంకుకు ఇచ్చారన్నారు. బండా మసీదుతో పాటు సమీపంలోని మరో మసీదుకు చెందిన రూములను రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేయించారన్నారు. సీబీరోడ్డులోని షాదీఖానుకు చెందిన దాదాపు రూ.24 లక్షల డబ్బు జేసీ ప్రభాకర్‌రెడ్డి వద్ద ఉందన్నారు. ఈ డబ్బును ఏం చేశారో? ఎందుకు ఇవ్వడం లేదో? తెలియాలన్నారు. బీజేపీతో జతకట్టిన టీడీపీకి మైనార్టీలు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మైనార్టీ సెల్ తాడిపత్రి సెక్రటరీ బాబా

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించండి

తాడిపత్రిరూరల్: వైస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దారెడ్డిని గెలిపించాలని ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారంలో ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 15వ వార్డులో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, గణేష్ నగర్‌లో చిన్నకుమారుడు సాయి ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసపురంలో పెద్దకోడలు సాయి అర్పితారెడ్డి, బండా మసీదు, గాజులవీధి, పాలస్టోర్ వీధుల్లో చిన్న కోడలు మౌన అమృతారెడ్డి ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలని కోరారు.

7,8వ వార్డుల్లో..

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దారెడ్డికి ఓటు వేసి గెలిపించాలంటూ ప్రజలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి అభ్యర్థించారు. తాడిపత్రి పట్టణంలోని 7,8వ వార్డుల్లో ఆయన ప్రచారం చేశారు. అలాగే తాడిపత్రి పట్టణంలోని పాతకోటలో మైనార్టీ నాయకులు ప్రచారం చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

పెద్దపప్పూరు: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని జోడిదర్మాపురం, వెంగంపేట, నరసాపురం, కుమ్మెత, పెండేకల్లు, అత్తిరాలదిన్నె గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు శంకరయ్య, నాగవేణి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, నాయకులు నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, నరసాపురం రామాంజులరెడ్డి, రామచంద్ర, కుమ్మెత చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, పెండేకల్లు నాగలింగేశ్వర్‌రెడ్డి రామాంజుల రెడ్డి, అత్తిరాలదిన్నె వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులంటే చంద్రబాబుకు చులకన

బుక్కరాయసముద్రం: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు దళితులంటే చులకన అని జెడ్పీటీసీ భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దళిత కులానికి చెందిన వీరాంజనేయులును చంద్రబాబు హేళన చేసి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబును దళితులే ఓడిస్తారన్నారు. సీఎం వైఎస్ జగనన్న పేదలు, దళితులకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి అక్కున చేర్చుకున్నారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సర్పంచ్ పార్వతి, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీ సుజాత, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, ముత్యాలశీన, కొండమ్మ, పూల రంగనాథ్, చేపల రమణ, పురుషోత్తం, సాయి, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గెలిపించాలని పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని బూదేడు, సంజీవపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బూదేడు సర్పంచు శివయ్య, నాయకులు తాతయ్య ,రామాంజనేయులు, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నార

మాదిగల ఆత్మగౌరవం తాకట్టు

యాడికి: మాదిగల ఆత్మ గౌరవాన్ని మందకృష్ణ మాదిగ టీడీపీకి తాకట్టు పెట్టడం సిగ్గు చేటని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఆదివారం వారు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు తలారి నాగేష్‌లను వేర్వేరుగా కలిసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెలేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించుకుంటామన్నారు. నాయకులు ఆది, నాగరాజు, హనుమంతు, శిలువయ్య, బాస్కర్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

యల్లనూరు: వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులును గెలిపించాలని ఆదివారం జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గొడ్డుమర్రి, వెన్నపూసపల్లి గ్రామాల్లో వారు కార్యకర్తలు, నాయకులతో కలసి ప్రచారం చేశారు.

నివాళి

యల్లనూరు: మండలంలోని బొప్పేపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రామాంజులరెడ్డి తల్లి నారమ్మ(85) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు.